సజీవ ప్రపంచం

వర్గీకరణ, మొక్కలు, జంతువుల జీవితం

(ఎ) మొక్కల జీవితం

1. జీవుల పరిమాణంలో కలిగే శాశ్వత మార్పును ఏమంటారు?

జ. పెరుగుదల

2. మొక్కల పెరుగుదల ఎంత కాలం ఉంటుంది?

జ. జీవితకాలం

3. చలించడానికి జంతువుల్లో ఉండే వివిధ అంగాలు?

జ. చలనాంగాలు

4. మొక్కలు చలిస్తాయా?

జ. చలించవు

5. జీవుల్ని వాటిపోలికలు, తేడాల ఆధారంగా విభజించి క్రమపద్ధతిలో అమర్చడాన్ని ఏమంటారు?

జ. వర్గీకరణం

6. జంతువుల-మొక్కల వర్గీకరణను తెలిపే శాస్త్రం ?

జ. వర్గీకరణశాస్త్రం

7. వర్గీకరణ శాస్త్రం వల్ల కలిగే ప్రయోజనం ?

జ. జీవుల పుట్టుకను, పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడం

8. మొదటిసారిగా జీవులను, మొక్కలు, జంతువులు అనే రెండు భాగాలుగా విభజించిన వారు?

జ. అరిస్టాటిల్

9. మొక్కల్లోని ప్రత్యుత్పత్తి అవయవాలను ఆధారంగా చేసుకుని మొక్కలను వర్గీకరించింది?

జ. కెరోలస్ లిన్నీయస్

10. జంతువుల వర్గీకరణంలో కెరోలస్‌లిన్నియస్ వేటి ఆధారంగా వర్గీకరించారు?

జ. జంతువుల శరీర నిర్మాణంలోని పోలికలు, తేడాలు

11. జీవరాసులను గుర్తించి వర్గీకరించడానికి అరిస్టాటిల్ ప్రయత్నించిన కాలం?

జ. క్రీ.పూ. 384–322

12. 200 దాకా వృక్షాలను, జంతువులను వర్గీకరించిన హిందూదేశ వైద్యుడు?

జ. చరకుడు

13. వర్గీకరణలో ప్రాథమిక పరిమాణానికి జాతి అన్న పదాన్ని మొదటిసారిగా ఉపయోగించిన వ్యక్తి?

జ. జాన్‌రే

14. జాతిని రెండుపేర్లతో పిలిచే ప్రస్తుత విధానాన్ని రూపొందించినవారు?

జ. కెరోలస్ లిన్నియస్(1758)

15. ద్వినామీకరణాన్ని సూచించింది?

జ. కెరోలస్

16. సిస్టీమానాచురె అనే పుస్తకం దేనికి సంబంధించింది?

జ. జంతువుల వర్గీకరణకు

17. వృక్షాల వర్గీకరణపై కెరోలస్ రాసిన పుస్తకం?

జ. స్పీషీస్ ప్లాంటారమ్

18. దగ్గర పోలికలు కలిగి ఒకదానితోఒకటి స్వేచ్ఛగా సంపర్కం జరుపుకునే జీవరాసుల సమూహాన్ని ఏమంటారు?

జ. జాతి

19. ద్వినామీకరణ విధానంలో మొదటిపేరు ప్రజాతి, రెండో పేరు?

జ. జాతి

20. పూర్తి ప్రజాతి పేరును వేటిలో రాస్తారు?

జ. ఇటాలిక్స్

21. ఏదైనా జంతువు/మొక్క శాస్త్రీయ నామం రాసే క్రమం?

జ. ప్రజాతి → జాతి → శాస్త్రవేత్త పేరు

22. మానవుని శాస్త్రీయనామం?

జ. హోయోసిపియాన్స్ అన్నియస్

23. అన్ని శాస్త్రీయనామాల్లోనూ ఉపయోగించేది?

జ. జాతి

24. మొదటిసారిగా జాతిని వర్ణించినవారు?

జ. లెన్నియస్

25. టేమరిండస్ ఇండికా అనే శాస్త్రీయనామంగల చెట్టు?

జ. చింతచెట్టు

26. మామిడి చెట్టు శాస్త్రీయనామం?

జ. మాంజిఫెరా ఇండికా

27. శాస్త్రీయ నామాలు ఎక్కువగా ఏ భాషలో రాస్తారు?

జ. గ్రీకు (లేదా) లాటిన్

28. జీవుల వర్గీకరణలో జాతితో మొదలుపెట్టి తిరోక్రమంలో రాస్తారు కాబట్టి వాటి క్రమం?

జ. జాతి → ప్రజాతి → కుటుంబం → క్రమం → తరగతి → వర్గం → రాజ్యం

29. వర్గీకరణంలో పైనుంచి కిందికి పోయేకొద్దీ జీవుల మధ్య పోలికలు?

జ. ఎక్కువగా ఉంటాయి

30. వర్గీకరణలో జీవుల మధ్య పోలికలు తక్కువగా కన్పించే సందర్భం?

జ. వర్గీకరణలో కిందినుంచి పైస్థాయికి పోయేకొద్దీ

(బి) మొక్కల వర్గీకరణ

31. ప్రప్రథమంగా మొక్కలను వేటి ఆధారంగా వర్గీకరించారు?

జ. పుష్పాల ఆధారంగా

32. నీటిలో పెరిగే హరిత నాచు, ఆహార పదార్థాలపై పెరిగే బూజు వంటివి దేనికి ఉదాహరణ?

జ. పుష్పించని మొక్కలు

33. పుష్పించని మొక్కలకు ఉదాహరణగా వేటిని చెప్పొచ్చు?

జ. పుట్టగొడుగులు, ఫెర్న్

34. పుష్పించని మొక్కల రకాలు ?

జ. మూడు. 1) థాలోఫైటా 2) బ్రయోఫైటా 3) టెరిడోఫైటా

35. థాలోఫైటా మొక్కలకు ఉదాహరణ?

జ. ఆల్గే, ఫంగి

36. ఆల్గేలకు(శైవలాలు) ఉదాహరణ?

జ. క్లామిడమోనాస్

37. కుక్కగొడుగు, బూజు అనే మొక్కలు వేటికి చెందినవి?

జ. ఫంగి(శిలీంధ్రాలు)

38. పువ్వులు పూసి, కాయలు కాసే మొక్కలు?

జ. పుష్పించే మొక్కలు

39. ఆవృత బీజాలు ఏ జాతి మొక్కలు

జ. పుష్పించే మొక్కలు

40. బీజాలు ఫలంలో ఇమిడి ఉండక పైకి కనబడుతూ ఉండే మొక్కలు?

జ. వివృత బీజాలు

41. వివృత బీజాల మొక్కల్లోని పుష్పల అమరికను ఏమంటారు?

జ. కోన్స్(శంఖువులు)

42. సైకస్, ఫైనస్ అనేవి ఏ మొక్కలకు ఉదాహరణ?

జ. వివృత బీజాలు

43. ఫలంలో బీజాలు రెండు బీజదళాలతో ఉండే మొక్కలు?

జ. ఆవృత బీజాలు

44. ఏకదళ బీజాలకు ఉదాహరణ?

జ. జొన్న

45. వరి, గోధుమ, ఆవాలు, వంగ అనేవి ?

జ. గుల్మాలు

46. పొదలు అనే మొక్కలకు రెండు ఉదాహరణలు?

జ. గులాబి, మందార

47. ఒకే సంవత్సరంలోనే పుష్పించి, ఫలాలను, విత్తనాలను ఇచ్చి జీవితకాలాన్ని పూర్తి చేసే మొక్కలు?

జ. ఏక వార్షికాలు

48. బఠాని మొక్క జీవిత కాలం?

జ. ఏక వార్షికం

49. ద్వివార్షిక మొక్కలకు ఉదాహరణ?

జ. క్యారట్, ముల్లంగి

50. పారిజాతం మొక్క జీవితకాలం?

జ. బహువార్షికం

51. పుష్పించని మొక్కలకు మరోపేరు?

జ. క్రిప్టోగాములు

52. స్వయం పోషకమైన థాలోఫైట్‌లు ?

జ. శైవలాలు

53. పరపోషకాలైన థాలోఫైటాకు చెందిన మొక్కలు?

జ. శిలీంధ్రాలు

54. స్పైరోగైరా అనే మొక్క ఏ జాతికి చెందినది?

జ. థాలోఫైటా–శైవలాలు

55. వృక్ష రాజ్యంలో ఉభయజీవులుగా వేటిని పేర్కొంటారు?

జ. బ్రయోఫైటా

(సి)జంతువుల వర్గీకరణ

56. జంతువులను వేటి ఆధారంగా వర్గీకరించారు?

జ. పృష్ఠవంశం

57. సకశేరుకాల్లో మృధులాస్థిలో చేసిన కడ్డీవంటి నిర్మాణాన్ని ఏమంటారు?

జ. పృష్ఠవంశం

58. ఉన్నత సకశేరుకాల్లో పృష్ఠవంశం ఎలా మారుతుంది?

జ. వెన్నెముకగా

59. పృష్ఠవంశం లేని జంతువులు?

జ. అకశేరుకాలు

60. అకశేరుకాల్లోని శరీర నిర్మాణంలో ఉన్న తేడాల ఆధారంగా అవి ఎన్నిరకాలు?

జ. తొమ్మిది

61. జంతురాజ్యంలో 95 శాతం ఏ జీవులుంటాయి?

జ. అకశేరుకాలు

62. వేటి శరీరం ఒకే కణం చేత నిర్మితమై సూక్ష్మదర్శిని సాయంతో చూడగలం?

జ. ప్రోటోజోవా

63. స్పాంజీల శరీరంలో ఎన్నో సూక్ష్మ రంధ్రాలు ఉండి ఆధారాన్ని అంటిపెట్టుకుని జీవించే జీవులను వేటికి ఉదాహరణగా చెప్పొచ్చు?

జ. పొరిఫెరా

64. ఏ జీవుల నోటి చుట్టూ టెంటకీల్స్ అనే వేళ్ల వంటి నిర్మాణాలుంటాయి?

జ. హైడ్రా

65. సీలెంటరేటా జంతువుకు ఉదాహరణ?

జ. హైడ్రా

66. సరళ బహుకణ జీవులు ఏవి?

జ. పొరిఫెరా

67. ద్విస్థరిత బహుకణ జీవులకు చెందినవి?

జ. సీలెంటరేటా

68. వేటి శరీరం రిబ్బనులా బల్లపరుపుగా ఉంటుంది?

జ. బద్దెపురుగు

69. ప్లాటిహెల్మింథస్ జీవులు?

జ. త్రిస్థరిత బహుకణ జీవులు

70. ఏలికపాము ఏ జంతు వర్గానికి చెందింది?

జ. నిమాటి హెల్మింథిస్

71. పొడవుగా, స్థూపాకారంగా ఉండి, వలయాకారపు ఖండితాలను కలిగిఉన్న జీవులు?

జ. అనెలిడా

72. అనెలిడాకు ఉదాహరణ?

జ. వానపాము

73. ఏ జీవుల కీళ్లతో కూడిన కాళ్లు ఉండి బాహ్య అస్థిపంజరం ఉంటుంది?

జ. ఆర్థ్రోప్రోడా

74. జంతుజాలంలో అధిక జీవులు ఏ వర్గంలో ఉన్నాయి?

జ. ఆర్థ్రోపోడా

75. సీతాకోకచిలుక, ఈగ, బొద్దింక, తేలు అనే జీవులు ఏ వర్గానికి చెందినవి?

జ. ఆర్థ్రోపోడా

76. ఏ జీవుల శరీరంపై పెంకు వంటి నిర్మాణం ఉండి శరీరం మెత్తగా ఉంటుంది?

జ. మొలస్కా

77. నత్తగుల్ల, ఆరుచిప్ప అనేవి ఏ వర్గానికి చెందిన జీవులు?

జ. మొలస్కా

78. శరీరంపై ముండ్ల లాంటి నిర్మాణాలు ఉండే జీవులు?

జ. ఇఖైనో డెర్మాటా

79. సముద్ర నక్షత్రం, సముద్ర గుర్రం జీవులు ఏ వర్గానికి చెందినవి?

జ. ఇథైనో డెర్మాటా

80. శీతల రక్తజంతువులకు ఉదాహరణ?

జ. చేప, ఉభయచరాలు,సరీసృపాలు

81. గట్టి ఎముకతో చేసిన అస్థిపంజరాన్ని కలిగిఉన్న అస్థిచేప ?

జ. కొర్రమట్ట

82. మృధులాస్థి చేపకు ఉదాహరణ?

జ. సొరచేప

83. చేప గుండెలో గదుల సంఖ్య?

జ. రెండు

84. సాలమాండర్ గుండెలో గదుల సంఖ్య?

జ. మూడు

85. ఏ జంతువుల్లో దంతాలన్నీ ఒకే మాదిరిగా ఉండి చర్మంపై పొలుసులుంటాయి?

జ. సరీసృపాలు

86. మొసలి, పాము, బల్లి అనే జీవులు ఏ వర్గానికి చెందినవి?

జ. సరీసృపాలు

87. ఉష్ణరక్తపు జంతువులు ఏవి?

జ. పక్షులు, క్షీరదాలు

88. పక్షుల్లో ఎగరడానికి వీలుగా రెక్కలుగా మార్పు చెందేవి?

జ. ముందు కాళ్లు

89. ఏ జీవుల్లో ఉదరభాగాలను వేరు చేస్తూ విభాజకపటలం ఉండి వెలుపలికి చెవి ఉంటుంది?

జ. క్షీరదాలు

90. పిల్లి క్షీరదం అని చెప్పేందుకు కారణం?

జ. పిల్లలని కని పాలిచ్చే జంతువు కాబట్టి

91. 4 గదుల గుండె కలిగిన జీవులు?

జ. నెమలి, పిచ్చుక, మానవుడు మొ...

92. మొక్కల ప్రాముఖ్యత కల్గిన వైద్య విధానం?

జ. ఆయుర్వేదం

93. బయోగ్యాస్ ఉత్పత్తికి ఉపయోగపడే వనరు?

జ. పశువుల మేత

94. అతిపురాతనమైన జీవులు ఏ రాజ్యానికి చెందుతాయి?

జ. మోనిరా

95. కణాంగాలు ?

జ. కేంద్రకం, మైటో కాండ్రియా, శైలికలు

96. ఏకకణ జీవులను మరోవిధంగా ఏమని పిలుస్తారు?

జ. కేంద్రక పూర్వ జీవులు

97. నీలి-ఆకుపచ్చ శైవలాలు ఏరాజ్యానికి ఉదాహరణగా చెప్పొచ్చు?

జ. మోనిరా

98. క్లోరోప్లాస్ట్ అంటే?

జ. హరిత రేణువు

99. సముద్రంలో తేలే పచ్చికబయళ్లు అని వేటినంటారు?

జ. డయాటమ్స్

100. డయాటమ్స్ అనేవి ఏ వర్గానికి చెందుతాయి?

జ. క్లోరోఫైటా

101. మలేరియా, అమీబియాసిస్ వంటి వ్యాధులను కలుగజేసే జీవులు?

జ. ప్రోటోజోవా

102. అమీబా, పేరామీషియా అనేవి ఏ వర్గానికి చెందిన జీవులు?

జ. క్లోరోఫైటాలో ప్రొటోజోవా వర్గజీవులు

103. భూ ఉపరితలంపై ఉండే జీవ సంబంధిత వ్యర్థ పదార్థాలను శుభ్రపరిచే జీవులు?

జ. ఫంజి

104. భూమిని శుభ్రపరిచే తొట్టీలుగా పిలిచే వర్గజీవులు?

జ. ఫంజి

105. ప్లాంటె రాజ్యాన్ని ఏమని పిలుస్తారు?

జ. మెటాఫైటా

106. ప్లాంటె వర్గ జీవుల్లో అతిప్రాథమికాలు ?

జ. ఫెర్న్స్

107. వృక్షజాతులన్నీ ఎక్కువగా ఏ వర్గానికి చెందినవి?

జ. ప్లాంటె(మెటాఫైటా)

108. ఆనిమేలియా వర్గానికి సంబంధించినవి ?

జ. జంతువులు

109. జంతువులన్నీ చలిస్తాయి కానీ జంతువర్గానికి చెంది చలించకుండా స్థిరంగా ఉండే జీవులు?

జ. స్పంజికలు(పొరిఫెరా)

110. జీవులన్నింటినీ కలిపి ఎన్ని రాజ్యాలుగా విభజించారు?

జ. 5 రకాలు

111. స్పష్టమైన కేంద్రకంగల ఏకకణజీవులు?

జ. ప్రొటీస్టా

112. అనేక వాతావరణాల్లో జీవించగలిగే జంతువులు?

జ. మొనిరా

113. నిజకేంద్రక జీవులుగా గుర్తించిన జీవులు?

జ. ప్రొటిస్టా

114. శ్రమ విభజనలో పాల్గొని తమ జీవనానికి కావాల్సిన చర్యలను పంచుకునే వర్గ జీవులు?

జ. ప్రొటిస్టా

115. పూతికాహారులుగా పిలువబడే జీవులు?

జ. ఫంజి

116. సిద్ధబీజాలనుత్పత్తి చేసి ప్రత్యుత్పత్తిని జరిపే జీవులు?

జ. ఫంజి

117. లివర్‌వర్ట్స్ మొక్కలు ప్లాంటే రాజ్యంలో ఏ వర్గానికి చెందినవి?

జ. బ్రయోఫైటా

118. వృక్షాలన్నీ ఏవర్గానికి చెందినవి?

జ. ట్రకియోఫైటా

119. ఏ రాజ్యంలోని జీవుల్లో అత్యధిక వైవిధ్యం కనిపిస్తుంది?

జ. అనిమేలియా(మెటజోవా)

120. అనిమేలియా రాజ్యంలో జీవులను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. 10 వర్గాలు